# సౌందర్యాన్ని ఎలా వివరించగలం?

చంద్రుని యొక్క ఉనికి, దాని భ్రమణములను బట్టి మాత్రమేగాక, దాని అందాన్ని బట్టి కూడా మానవులు ఆకర్షితులైయుంటారు. నెలలను క్రమబద్ధంగా ఉంచడం, అలలను హద్దుల్లో ఉంచడంలాటి ప్రయోజనకరమైన ఉద్దేశాలను నెరవేర్చడం మాత్రమేగాక, భూనివాసుల సౌందర్యానికి సంబంధించిన వాటికిని ప్రయోజనకరంగా ఉంటుంది. దగ్గరకు వెళ్లి చూస్తే, అది ప్రయోజనకరమయ్యింది, రమ్యమయ్యింది కానట్టుంది. అయితే, రెండున్నర లక్షల మైళ్ల దూరమునుండియైతే, పసుపుగా ఉండే దాని నెలవంక లేక దాని తెల్లటి గుండ్రని ప్రకాశము ప్రతివానికి ఏదో యొకటి, ప్రత్యేకించి ప్రేమికులకు ఆహ్లాదం కలిగిస్తుంది. భూనివాసుల కొరకు చంద్రుని నిర్మాత ప్రయోగాత్మకంగాను, కళా సౌందర్య సంబంధంగాను మనస్సులో ఏదో ఉద్దేశించే చేశాడా?

ఒకడు తన దృష్టిని చంద్రునినుండి తొలగించి, భూమివైపు త్రిప్పి, ఒక గులాబీని పరీక్షించినప్పుడు పలు ప్రశ్నలు అతనిలో రేకెత్తించబడతాయి. ఇది ఎలా వచ్చింది? ఎలా యిది క్రమబద్ధంగా అమర్చబడింది, రమ్యంగా రంగు దిద్దబడింది, మరియు సున్నితంగా పరిమళిస్తోంది? దానికి ప్రత్యక్షమైన మౌల్యత లేకుంటే గులాబీని సృష్టించిన వానికి అందమైన వస్తువుల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ ఉందా? ఆయన నరులలో రంగును సువాసనను ప్రశంసించే బుద్ధిని కలిగించాడా?

రమ్యమైన వస్తువులను ఒకడు పేర్కొన ప్రయత్నించినట్టయితే, అతడు అలసిపోతాడు. వర్జీనీయాలోని షెనెన్‌డో లోయయందలి యాపిల్స్ పోషక పదార్థాలుగా పనికి రావడానికి ముందుగానే, ఆ లోయ పుష్పించే కాలంలోనే ఒక చిత్రకారుడు ఊహించగల దానికన్న ఎంతో రమ్యంగా ఉంటుంది. అంతేగాక, రాతిమయమైన పర్వతాలలో గనుల త్రవ్వకం కూర్చుండి తిని త్రాగడం అనే దానికంటెను వసంత కాలంలో ఎక్కువగా కన్పిస్తుంది. సముద్రము వద్ద సూర్యోదయం భూమి మరోసారి చుట్టివచ్చే దానికంటే ఎక్కువగా ఉంటుంది.[1] నైటెంగిల్ యొక్క పాటలు, పుష్ప గుచ్చాల సువాసనలు, స్నేహితుని చిరునగవులు, ప్రేమించిన వారి కళ్లలోని కాంతులు: ప్రతి ఒక్కదానిలో నిర్వచించ దానికి కష్టమైన, రమ్యంగాను, నిజంగాను ఉండే ఆకర్షణ ఉంది.

"నరునికి సౌందర్య శోభను అనుభవించే ఉద్వేగాలున్నాయి, వాటి తీవ్రతలో మనిషికి మనిషికి వ్యత్యాసమున్నా, జనులందరి మధ్య మారుతుండే రూపాల్లో కన్పిస్తాయి."[2] ఎఫ్ ఆర్. టెన్నాంట్ యిలా వ్రాశాడు:

> దూరదర్శిని, సూక్ష్మదర్శిని పరిధుల్లో, నక్షత్రాలతో నింపబడ్డ ఆకాశం మొదలుకొని రెండు పరమాణువుల పై రూపంవరకు దాని లోపలి భాగాల్లోనేమి ఉపరితలం మీదనేమి, "సిగ్గు కనుపరచని" పుష్పాల్లోనేమి లోతు కొలవబడని మహా సముద్రపు గుహల్లో ఉన్న ముత్యాల్లోనేమి ప్రకృతి మనోహరంగా లేక రమ్యంగా ఉంది, మరియు ఎదురు చూచేవి నియమాన్ని రుజువు చేయకపోవు.[3]

ప్లాటో, అరిస్టాటల్ అనే యిద్దరు అందాన్ని గూర్చి చర్చించడంలో నిమగ్నులయ్యారు. సౌందర్య తీర్పు ("The Critique of the Aesthetical Judgement") యొక్క విమర్శనం అనే దానిమీద ఇమ్మానుయేలు కాంట్ చాలా పేజీలు వ్రాశాడు. అందులో మనిషి "అభిరుచి యొక్క తీర్పును" గూర్చి అతడు చూపుతూ, "గ్రహింపు, లేక తార్కిక వివేచన" అనే వాటినుండి స్పష్టంగా వేరుచేశాడు.[4] కాంట్, కల్తీలేని వివాదానికి తన్ను అర్పించుకొనడంలో హ్యూమ్ కంటె ఏ మాత్రం తీసిపోలేదు. డేవిడ్ హ్యూమ్ కంటె ఎక్కువగా, అతడు "అంతరంగంలో ఉన్న నైతిక చట్టానికి" ఎక్కువ సమయాన్ని యిచ్చాడు. మర్త్యుడనేవాడెవని కంటెను ఎక్కువగా కాంట్ "నక్షత్రమయమైన ఆకాశముల" అందంచేత "ముగ్ధుడయ్యాడు."

ప్రాణం నిజం, అందం నిజం. అందువలన ఈ రెండింటికి సృష్టికర్తయైనవాడు సజీవుడు రమ్యమైన కళా భావం కలిగినవాడైయున్నట్టు తార్కికంగా కన్పిస్తుంది. కేవలం నరులకు మాత్రమే ధ్యానించగల శక్తి, అందాన్ని ఆశ్వాదించగల సామర్థ్యమున్నట్టు గోచరిస్తుంది. ఆ బర్న్ యూనివర్సిటీ ఫిలాసఫీ ప్రొఫెసరైన విలియం హెచ్. డేవిస్ యిలా అన్నాడు: "అలంకరించుకునే ఒకే జంతువు నరుడు, మరియు మనుష్యులందరు దాన్ని జరిగిస్తారు!" సాధారణంగా అలంకారపు కళకుగాని, రమ్యమైన వస్తువులకుగాని అచరణ యోగ్యమైన ఏ విలువా ఆరోపించబడలేదు. "అయితే అందంలో ఉద్దేశపూరితమయ్యింది ఉంది, మన తీర్మానాల్లోనైతే అందులో ఏ ఉద్దేశం లేదని మనం సూచిస్తాం" అని కాంట్ అంటాడు.[5] అందం లేక సౌందర్య ఉనికినిగాని లేక దాన్ని అభినందించడానికి గాని ఆస్తికునికి వివరణ ఉంది. కాని ఒక పరిణామవాదికి – అందులోను "అత్యంతంగా తగినవే చావక బ్రదుకుతాయనే" సిద్ధాంతంలో కాడి వేసికొన్నవానికి – చెప్పడానికి ఏమీ మిగలదు. ఈ యిబ్బందిని గూర్చి పరిణామవాదియైన థామస్ హెచ్. హక్స్‌లే చాలా యథార్థంగా ఉన్నాడు:

> నిరాశావాదానికి వ్యతిరేకంగా నాయందు బరువుగా తూగే ఒకటుంది. రమ్య దృశ్యం, సంగీతం అనేవాటిలో నా సంతోషం యొక్క అనుభవమే విశ్వం యొక్క ఉపకారియగు కర్తను గూర్చి తెలుపుతుంది. ఉనికి కొరకైన పోరాటంలో అవి ఎలాగు సహాయ పడగలిగేవో నాకు కన్పించడం లేదు. అవి పారితోషికమైన ఈవులే.[6]

టెన్నాంట్ అనే ఒక పాండిత్యంగల వక్తయైయున్న తాత్వికుడు యిలా అన్నాడు: "ఆయన దేవాలయంలోనికి కొందరు శృంగారమను ద్వారము గుండా ప్రవేశిస్తారు" ఆస్తికత్వానికి అందము లేక సౌందర్యమనేదాన్ని స్థిరమైన స్తంభముగా లెక్కించడానికి అతడు వెనుకాడలేదు.

ప్రకృతి సౌందర్యం యొక్క సార్వత్రికత – సౌందర్యమనేది అందరికి ఒకే విధమన్నట్టును, అది సహజమైనట్టును అయ్యుంటే – అందరికి ఒకే విధమైన ప్రకృతి చట్టమువలెనే దాని జనరలైజేషన్ను దాదాపుగా పోల్చవచ్చు, ప్రకృతి వస్తువులు చలనం యొక్క చట్టానికి లోబడతాయనేది లేక వాటికి ఆలాటి రసాయన మేళవింపులు కలిగియుండడం ఎంత వాస్తవమో సౌందర్య భావాన్ని కలిగిస్తాయనేది అంతే వాస్తవం.

"దేవుడు దేశాన్ని చేసి," "నరుడు పురాన్ని నిర్మించినట్టయితే ... ఈ సంగతులకు సాధ్యమైన వివరణ మనకుంది; ఈ సామెతలో ఉన్న ఆస్తికత్వం నిరాకరించబడినట్టయితే, వివరణ వచ్చేలా గోచరించదు."[7]

సూచనలు

[1]సముద్రం వద్ద సూర్యోదయం యొక్క విజ్ఞాన శాస్త్ర వివరణ, కోరదగిన కొంత విషయాన్ని వదలిపెట్టుతుంది: "భూమి తన చుట్టు తాను తిరుగుతూ దాని ఉపరితలం సూర్య బింబాన్ని మరోసారి తాకేలా వస్తుంది." [2]Loren Eiseley, *The Immense Journey* (New York: Random House, 1962), 65. [3]F. R. Tennant, *Philosophical Theology* (Cambridge: University Press, 1930; reprint, 1956), 2:91-92. [4]Immanuel Kant, "Critique of Judgement," in *Kant Selections*, ed. Theodore Meyer Greene (New York: Charles Scribner's Sons, 1957), 387. [5]Ibid., 408. [6]Thomas H. Huxley, *Collected Essays*, vol. 2, *Darwiniana* (Westport, Conn.: Greenwood Publishing Group, 1970), 478. [7]Tennant, 2:91-92.